ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22.11.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో రాష్ట్రపతి పాల్గొన్నారు.
2. స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లను 50 శాతం మించకుండా అమలు చేయాలని రాష్ట్రప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.
3. నిషేధిత CPI మావోయిస్టు పార్టీకి చెందిన 37 మంది మావోయిస్టులు తెలంగాణ రాష్ట్ర DGP, ఎదుట లొంగిపోయారు.
4. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడంలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాల చేత రైస్ మిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేయనుంది.

.............................................................

**రాష్ట్రపతి పుట్టపర్తి :**

దేశ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశప్రజల నైపుణ్యాలను, శక్తిని దేశాభివృద్ధిని ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా రాష్ట్రపతి ఈ రోజు ఆంధ్రప్రదేశ్ లోని పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రసంగించారు.

ఎన్ ఎస్ డి

**స్థానిక సంస్థల జి.ఒ**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జీవోను విడుదల చేసింది. 50 శాతం మించకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని మార్గదర్శకాలు జారీ చేసింది.ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను 50 శాతం లోపు ఉంచుతూ ఈ నిర్ణయం తీసుకున్నారు.తాజా జీవో ప్రకారం, బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఈ రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు చేపట్టనున్నారు.

HYD –PTC

**Maoists Surrender:**

నిషేధిత CPI మావోయిస్టు పార్టీకి చెందిన 37 మంది మావోయిస్టులు తెలంగాణ రాష్ట్ర DGP, B శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు, 25 మంది మహిళలు ఉన్నారు. వీరు ఒక AK - 47 రైఫిల్, రెండు SLR, నాలుగు - పాయింట్ 303 రైఫిల్స్, ఒక G3 రైఫిల్ సహా 8 ఆయుధాలను, 343 లైవ్ మందుగుండు సామగ్రిని పోలీసులకు అప్పగించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వ విధానం మేరకు రాష్ట్ర కమిటీ సభ్యులకు ఒక్కొక్కరికీ 20 లక్షల రూపాయిలు సహా మొత్తం కోటీ 41 లక్షల 5 వేల రూపాయిలను రివార్డు మొత్తంగా అందజేశారు. లొంగిపోయిన వారిలో తెలంగాణ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యద సాంబయ్య అలియాస్ ఆజాద్, అప్పసి నారాయణ అలియాస్ రమేశ్, దక్షిణ బస్తర్ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కి చెందిన రాష్ట్ర కమిటీసభ్యుడు ముచ్చకీ సోమాడ, పలువురు డివిజినల్ కమిటీ సభ్యులూ ఉన్నారు. ఈ సందర్భంగా DGP మాట్లాడుతూ, CPI మావోయిస్టు పార్టీ గణనీయంగా బలహీనపడిందని అన్నారు. భద్రతా దళాల నుంచి వస్తున్న ఒత్తిడితో వారి నెట్వర్క్ పూర్తిగా దెబ్బతిందనీ, కదలికలు కష్టం అవుతూ, మద్దతు కోల్పోతోందని పేర్కొన్నారు. సాంబయ్య మాట్లాడుతూ, మారుతున్న పరిస్థితుల్లో జన జీవన స్రవంతిలోకి రావటం మంచిదనిపించి లొంగిపోయినట్లు చెప్పారు. ----MSL

**(Sound Byte DGP)**

**మహిళలకు రైస్ మిల్లులు...**

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడంలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాల చేత రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.. ఇందులో భాగంగా పైలెట్ పద్ధతిలో ముందుగా నల్గొండ జిల్లాలో వీటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నల్గొండ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు.

**( బైట్.... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి)**

పిటిసి, నల్లగొండ

**భట్టి విక్రమార్క :**

మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్ లో 1 కోటి 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహారీ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.

– పిటిసి, ఖమ్మం

**వర్చువల్ గా చీరల పంపిణి :**

వరంగల్ జిల్లాకు సంబంధించి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ , హనుమకొండలోని డిసిసి బ్యాంక్ ఆడిటోరియంలో వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, సెర్ప్ అధికారులు, సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

–పిటిసి, వరంగల్,

ములుగు :

ములుగు కలెక్టరేట్ లో జరిగిన చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ పాల్గొన్నారు.

పిటిసి ములుగు

**రాజన్న సిరిసిల్లా జిల్లా**

రాజన్న సిరిసిల్లా జిల్లా గోయినపల్లిలో మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు.

పిటిపి రాజన్న సిరిసిల్లా జిల్లా

**రైల్వే డబుల్ ట్రాక్:**

జోగులాంబ గద్వాల జిల్లా మానోపాడ్  మండలం నారాయణపురం. మాపాడు , పెద్ద పోతులపాడు గ్రామాల పరిధిలో  రైల్వేడబుల్ ట్రాక్ ఏర్పాటు కోసం సంబంధిత అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామ శివారులోని రైల్వే ట్రాక్ పక్కన పొలాలు ఉన్న రైతుల వివరాలను పంచాయతీ కార్యాలయం వద్ద అందుబాటులో ఉంచినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు..

-పిటిసి,జోగులాంబ గద్వాల

**బీబీనగర్ అభివృద్ధి పనులు:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ రోజు  పలు గ్రామాల్లో కోటి 75 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముగ్ధుంపల్లి గొల్లగూడెం, రావిపహాడ్ ,రావిపహాడ్ తండా, మాదారం గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

--పిటిసి , యాదాద్రి భువనగిరి

**మెనూప్రకారం భోజనం:**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ,రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా తనిఖీ చేశారు.

-పిటిసి, రాజన్నసిరిసిల్ల జిల్లా

**వందేమాతరం:**

స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది మంది భారతీయుల్లో 'వందేమాతరం' గేయం దేశభక్తిని నింపిందని బీజేఎల్పీ (BJLP)నాయకుడు, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ లోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో సామూహిక వందేమాతరం గేయాన్ని ఆలపించారు. యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

– పిటిసి, నిర్మల్

**నారాయణపేట అభివృద్ధి:**

నారాయణపేట జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నారని, రాష్ట్ర క్రీడా పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నారాయణపేట జిల్లా గొల్లపల్లి గ్రామంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి మంత్రి పరిశీలించారు.

**( BYTE... MINISTER VAKAITI SRIHARI)**

-పిటిసి,మహబూబ్ నగర్

**ఐక్యత ర్యాలీ:**

ఏక్ భారత్ - ఆత్మనిర్బర్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి బాలల పాఠశాల మైదానం వరకు విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీ లో అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ పాల్గొన్నారు .

- పీటీసీ మంచిర్యాల జిల్లా.

ఐక్యత ర్యాలి-మహబూబాబాద్

ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయి పటేల్ 150 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐక్యత పాదయాత్ర ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ తో కలసి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ అనిల్ సుఖ్ దేవ్ రావు భోండే జెండా ఊపి ప్రారంభించారు. కేంద్ర యువజన వ్యవహారాలు... క్రీడల మంత్రిత్వ శాఖ.... మేరా యువ భారత్... ఎన్ఎస్ఎస్... ఎన్.సీసీ సంస్థల ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది.

– పిటిసి, మహబూబాబాద్

**వనపర్తి జిల్లా ఐక్యతాయాత్ర**

ఐక్యతా ర్యాలిని విజయవంతం చేయాలని మేరా యువ భారత్-ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా యువజన సర్వీసుల అధికారి కోట నాయక్ పిలుపునిచ్చారు. ఈ నెల 25 వతేది ఉదయం 9:30 గంటలకు వనపర్తి జిల్లా,కొత్త కోట మండల కేంద్రం,ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఐక్యత మార్చ్ చేపట్టనున్నట్టుతెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహబూబ్ నాగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కే అరుణ,దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు మధుసుధన్ రెడ్డి,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.

పిటిసి వనపర్తి

**జూపల్లి కృష్ణారావు:**

మహిళలకు గౌరవం, సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లిలో మహిళల ఉన్నతి, తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

–పిటిసి,నాగర్ కర్నూల్.

**మొబైల్ ఫోరెన్సిక్** :

నేరానికి సంబంధించి శాస్త్రీయంగా సాక్ష్యాధారాలను సేకరించేందుకు వీలుగా, తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు మొబైల్ ఫోరెన్సిక్ రెండవ వాహనాన్ని అందజేసింది. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఈరోజు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

–పిటిసి, వరంగల్

**రైల్వే ఓవర్ బ్రిడ్జి:**

చేగుంట వడియారం రైల్వే మార్గాన్ని ప్రమాదాల రహిత ప్రాంతంగా మార్చాలని మెదక్ ఎం.పీ ఎం. రఘునందనరావు సూచించారు. మెదక్ కలెక్టరేట్ లో ఈ రోజు వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వడియారం రైల్వే గేటువద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు ఎం.పి సూచించారు.

– పిటిసి, మెదక్ జిల్లా

**చీరల పంపిణీ, సిరిసిల్ల:**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం, నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని,రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల

కేంద్రంలో  ఇం దిరా మహిళాశక్తి చీరలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. జిల్లాలో లక్షా 45 వేల మంది  మహిళలకు చీరలు అందజేయనున్నట్లు తెలిపారు.

-పిటిసి, రాజన్న సిరిసిల్ల

**చేప పిల్లల పంపిణీ:**

మత్స్యకారుల కుటుంబాలకు చేపల పెంపకం ద్వారా ఉపాధి కల్పించి  వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కంబాల చెరువులో ప్రభుత్వం ఉచితంగా పంపిణి  చేపట్టిన  1 లక్ష 26 వేల చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

–పిటిసి, మహబూబాబాద్

**పేద గిరిజనులకి ఇల్లు ఇస్తాం**

ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం ద్వారా జిల్లాలోని ప్రతి పేద ఆదిమ గిరిజన కుటుంబానికి ఇల్లు అందిస్తామని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో ఆసిఫాబాద్ ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని పివిటిజి లబ్ధిదారులకు పీఎం జన్మన్ కింద నిర్వహించిన ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు.

-ఆసిఫాబాద్ జిల్లా పిటిసి